అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

● ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నందికొండలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

త్రిపురారం, ఆగస్టు 29: మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, పార్టీలకు అతీతంగా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ.4.50లక్షలతో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి, బడుగుల, బలహీనవర్గాల అభివృద్ధికి నిరంతరం పనిచేయడానికి ఉన్నానని, వెనుక ముందు అన్ని పనులు పూర్తి చేస్తానన్నారు. అనంతరం మండలంలోని ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో ఏఈ వెంకట్‌రెడ్డి, ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హాలియా : నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 12 మందికి మంజూరైన సీఎం సహాయ నిధి నుంచి చెక్కులను ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి స్థానిక పాత ఐటీఐ కళాశాలలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నందికొండ : పెద్దవూర, తిరుమలగిరి (సాగర్) మండలానికి చెందిన 200 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి హిల్‌కాలనీలోని తన నివాసంలో గురువారం పంపిణీ చేశారు. జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగరెడ్డి, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, పగడాల నాగరాజు, క్రిష్ణనాయక్, పబ్బగిరి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

హాలియా : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హాలియా మున్సిపల్ కార్మికులు బుధవారం ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2023, మే 1న హాలియా మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులందరికీ నెలకు రూ.1000 వేతనం పెంచారు. కానీ 15 నెలలుగా పెంచిన వేతనం, పీఎఫ్ మొత్తాన్ని మున్సిపల్ పాలకవర్గం, అధికారులు తమ ఖాతాల్లో జమ చేయడం లేదని పేర్కొన్నారు. అలాగే 10 నెలలుగా కార్మికులకు సోప్ బిల్లులు ఇవ్వడం లేదని వాపోయారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ పాలవర్గం, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా తెలుగు భాష దినోత్సవం

మిర్యాలగూడ: కేఎన్ఎం కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

నకిరేకల్, ఆగస్టు 29: నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు వెంకట రాంమూర్తి జయంతి సందర్భంగా గురువారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యుడు డాక్టర్ బెల్లి యాదయ్య గిడుగు రాంమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు విశ్రాంత తెలుగు పండితులు, కవి యానాల ఇంద్రసేనారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు హబీబ్ పాషా, నాగు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, హరిత, శంకర్, మధుసూదన్‌రెడ్డి, నర్సింహచారి పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని భీమారం జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.భిక్షమ య్య,ఉపాధ్యాయులు లింగయ్య, జానకీరెడ్డి, రమేశ్, వెంకటేశ్వర్లు, శివయ్య, శ్రీధర్, శేఖర్, నాగయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడ : స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామ్మూర్తి,హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మలిగిరెడ్డి భీమార్జునరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరమణ, నాగరాజు, రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

'దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం '

చెర్కుపల్లిలో దేశభక్తుల చిత్రటాలను అందజేస్తున్న కృష్ణమోహన్

కేతేపల్లి, ఆగస్టు 29 : దేశ పురోగతిలో విద్యార్థులు ప్రముఖ పాత్ర పోషించాలని సామాజిక వేత్త, గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ పెండెం కృష్ణమోహన్ కోరారు. మండలంలోని చెర్కుపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు పలువురు దేశభక్తుల చిత్రపటాలను, క్రీడాసామగ్రిని గురువారం పాఠశాలకు ఆయన అందజేసి మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలోహెచ్ఎం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందుండాలి

● ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు

కార్యక్రమంలో మాట్లాడుతున్న వనమా వెంకటేశ్వర్లు

కొండమల్లేపల్లి/ పెద్ద అడిశర్లపల్లి, ఆగస్టు 29 : ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందు ండాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజన మహోత్సవం అక్కంపల్లి రిజర్వాయర్ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం సంఘం కొండమల్లేపల్లి మండల కార్యవర్గాలను ఎన్ను కున్నారు. సంఘం మండలాధ్యక్షుడిగా ఊరె జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాల శ్రీని వాసులు, కోశాధికారిగా ముచ్చర్ల కరుణాకర్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు జిన్నం రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరె లక్ష్మణ్, జిల్లా మాజీ అధ్యక్షుడు పానుగంటి మల్లయ్య, పట్టణాధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధానకార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తులసీనగర్‌లో శివలింగానికి అన్నాభిషేకం

అన్నాభిషేకం

రామగిరి, ఆగస్టు 29: నల్లగొండలోని తులసీనగర్‌లోని భక్తాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే స్వామి వారికి పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం అర్చకులు జి.హరీశ్‌శర్మ మంత్రోచ్ఛరణలతో స్వామి వారికి అన్నాభిషేకం చేశారు. అలాగే రాత్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

TO ALL PERSONS, let it be known that my client, Chandra Sekhar Reddy Anugu S/o Late. A. Ranga Reddy, do hereby REVOKE IN ITS ENTIRETY the General Power of Attorney dt. 03.07.2009 vide doc. No. 56/2009 registered at office of the Sub-Registrar, Nalgonda appointing Sri. A. Ganesh Reddy S/o Late. A. Ranga Reddy (who is none other than his brother), as his Attorney-in-Fact. The revocation of General Power of Attorney under this Notice shall be conclusively for all purpose immediately. My client for good cause do hereby revoke, cancel and make void the General Power of Attorney dt. 03.07.2009 vide doc. No. 56/2009 therein given and contained, for all matters granted to such Attorney-in-fact. Nothing herein shall affect any actions taken by the said Attorney-in-Fact prior to and after this notice for revocation of General Power of Attorney. Notice of this revocation of General Power of Attorney shall be binding on every person or entity to which a copy of the revocation of General Power of Attorney has been given. A copy of this revocation of General Power of Attorney shall be effective as an original of all purpose. That, my client absolves from liability of any person who acts in accordance with this Revocation of General Power of Attorney.

K.V. SUDHAKAR, Advocate
Plot No. 68, Old Venkateshwara Colony, Nalgonda. **94404-51939.**

భక్తిశ్రద్ధలతో బోనాలు

మర్రిగూడ : శ్రీమడివాల మాచిదేవుడికి బోనాలు తీసుకొస్తున్న మహిళలు

రామగిరి, ఆగస్టు 29: శ్రావణ మాసం పురస్కరించుకుని నల్లగొండలోని పాతబస్తీ ముత్యాలమ్మ అమ్మవారికి గురువారం శ్రావణ బోనాలు సమర్పించారు. ఆయా ప్రాంతాల్లోని మహిళలు, యువతులు బోనాలతో ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేడుకల్లో ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ :పట్టణంలోని బాపూజీనగర్‌లో గురువారం భక్తులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తు బోనాలతో వచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలో మహిళలు ప్రత్యేకంగా అలకరించిన బోనాలతో బ్యాండ్ చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఊరు దేవతల వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు.గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : మండలకేంద్రంలో శ్రీమడివాల మాచిదేవుడు, సీతాలమ్మ, ఈదమ్మ బోనాల పండుగను రజక కులస్తులు గురువారం జరుపుకున్నారు. డప్పులు,డీజే చప్పుళ్ల నడుమ శివసత్తుల పూనకాలతో మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తి శ్రద్ధలతో వారి కుల దైవానికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఎస్సీ కాలనీలోని ముత్యాలమ్మ అమ్మవారికి కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : చిట్యాలలో గురువారం బోనాల పండుగను నిర్వహించారు. అందంగా అలంకరించిన బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ముత్యాలమ్మ వద్ద బోనం సమర్పించి ప్రజలు తమ మొక్కులు తీర్చుకున్నారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డితోపాటు పలువురు పట్టణ ప్రముఖులు బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిర్యాలగూడ :అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మునుగోడు: బోనాలతో వెళ్తున్న మహిళలు

అనుమానాస్పద వ్యక్తి అరెస్ట్

● 15తులాల బంగారం, గంజాయి స్వాధీనం

కట్టంగూర్, ఆగస్టు 29: మండల పరిధిలో ఓ ఆలయం వద్ద వ్యక్తిని కట్టంగూర్ పోలీసులు గురువారం రాత్రి అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరుకు చెందిన ముగ్గురు వ్యక్తులు 65వ జాతీయ రహదారి సమీపంలోని మాణిక్యాలమ్మగూడెం ఆంజనేయస్వామి ఆలయం వద్ద పడుకున్నారు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న పెట్రోలింగ్ వాహనాన్ని గమనించి పారిపోతున్న క్రమంలో పోలీసులు వెంబడించి ఓ వ్యక్తిని అరెస్టు చే యగా ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. పట్టుబడిన వ్యక్తి నుంచి 15 తులాల బం గారం, 200 గ్రాముల గంజాయి, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు విచారిస్తునట్లు ఎస్ఐ ఎన్. శ్రీను తెలిపారు.

అమ్మనబోలులో సబ్ మార్కెట్ ఏర్పాటు చేయాలని వినతి

నార్కట్‌పల్లి, ఆగస్టు 29 : మండలంలోని అమ్మనబోలు గ్రామంలో సబ్ మార్కెట్ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీటీసీ కొంపెల్లి సైదులు ఆధ్వర్యంలో రైతులు తాసీల్దార్ వెంకటేశ్వర్లుకు గురువారం వినతి పత్రం అందజేశారు. మూసీ పరీవాహక ప్రాంతమైన అమ్మనబోలులో అధిక శాతం ధాన్యం పండుతున్నందున రైతులకు ఇబ్బంది పడకుండా కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీ కొని యువకుడి మృతి

పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు 29 : గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీ కొనడంతో యువకుడు మృతి చెందగా మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఘటన మండలంలోని చిలకమర్రి స్టేజీ వద్ద గురువారం రాత్రి జరిగింది. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం అందుగుల పెద్ద తండాకు కేతావత్ సంతోష్, అతడి స్నేహితు డు నేనావత్ రాజేశ్(19)తో కలిసి సంతోష్ సోదరి వివాహం కోసం పెండ్లికార్డులు పంపిణీ చేసేందుకు తిరుమలగిరి (సాగర్) మండలం నాగార్జునపేట తండాకు వచ్చారు. కార్డు ఇచ్చి తిరిగి వెళ్తుండగా చిలకమర్రి స్టేజీవద్ద వారు ప్రయాణిస్తున్న బైక్ ను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ప్రమాదంలో బైక్ నడుపుతున్న రాజేశ్(19) తలకు బలమైన గాయం కావడంతో అక్కడకక్కడే మృ తి చెందగా వెనుక కూర్చొన్న సంతోష్ తీవ్ర గాయాలయ్యాయి. గుడిపల్లి ఎస్ ఐ నర్సింహులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి గాయపడిన సంతోష్‌ను 108 దేవరకొండకు తరలించారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

● మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

శివాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండరూరల్, ఆగస్టు 29 : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తున్నదని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని మంగలోని బావి గ్రామ శివాలయంలో బుధవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లింగమయ్య పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు రవీంద్రకుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గోపాల్‌గౌడ్, కృష్ణ, తులసీరాం, పార్వతయ్య, వెంకటయ్య, కొండల్ పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

మండలంలోని తాటికోల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పల్స కృష్ణయ్య భార్య వీరమ్మ అనారోగ్యం మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆమె మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

గురుకుల పాఠశాలను తనిఖీ చేస్తున్న విద్యావాణి

నార్కట్‌పల్లి, ఆగస్టు 29 : మండలంలోని చిన్ననారాయణపురం గురుకుల పాఠశాలను జోనల్ అధికారి విద్యావాణి గురువారం తనిఖీ చేశారు. శానిటేషన్ సరిగ్గా లేకపోవడం తో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో సొంత భవనానికి వెళ్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శమంతక మణి, వైస్ ప్రిన్సిపాల్ నజియా, కృష్ణవేణి, కోక చంద్రశేఖర్, కొమ్మి యాదగిరి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు కుర్చీలు అందజేత

చిన్ననారాయణ పురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో కుర్చీలు, ట్యూబ్‌లైట్లు గురువారం పాఠశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శమంతకమణి, ఉపాధ్యాయులు కృష్ణవేణి, పావని, నాగలక్ష్మి, నజియా, మమత, అనిల్ పాల్గొన్నారు.

కౌన్సిలర్ నిరంజన్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ

మల్లారెడ్డి చిత్రపటం నివాళులర్పిస్తున్న సిద్ధార్థ, తదితరులు

మాడ్గులపల్లి, ఆగస్టు 29: మండలంలోని కన్నెకల్ గ్రామానికి చెందిన వంగాల మల్లారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధా ర్థ గురువారం మల్లారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మల్లారెడ్డి కుమారుడు మిర్యాలగూడ 25వ వార్డు కౌన్సిలర్, అభ్యాస్ విద్యా సంస్థల చైర్మన్ వంగాల నిరంజన్‌రెడ్డిని, కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తలకొల శ్రీధర్‌రెడ్డి, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, తిరంశెట్టి కోటేశ్వర్‌రావు, దేశగాని శ్రీను, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ జాని పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

రామగిరి : ఎంజీయూలో ధాన్యచంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, ప్రిన్సిపాల్ పవిత్ర వాణికర్ష, అధ్యాపకులు

నల్లగొండ రూరల్,ఆగస్టు 29: భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన,క్రీడల అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు జాతీయ క్రీడా దినోత్సవం బుధవారం నిర్వహిం చారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి హౌసింగ్ పీడీ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో ప్రతి క్రీడాకారుడు రాణించాలని సూచించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు నిర్వహించిన పలు క్రీడ పోటీలను ప్రారంభించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశా రు. కార్యక్రమంలో డీఎస్‌డీఓ మగ్ఘాల్ అహ్మద్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, నజీరోద్దీన్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంజీయూలో..

రామగిరి : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో ధ్యాన్‌చాంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ హరీశ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వై.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రమావత్ మురళి పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలలో...

నల్లగొండలో చర్లపల్లి సమీపంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పలు క్రీడ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ పవిత్ర వాణికర్ష, వైస్ ప్రిన్సిపాల్ అపర్ణ, పీడీ లక్ష్మమ్మ, పీఆర్ఓ పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: చిట్యాలలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో జాతీయ క్రీడా, తెలుగు భాష దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పోలా గోవర్ధన్, గంగాపురం రాము పాల్గొన్నారు.

వేంపాడులో ఓపెన్ జిమ్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

వేంపాడులో ఓపెన్ జిమ్ ప్రారంభం

నిడమనూరు, ఆగస్టు 29: మండలంలోని వేంపాడు గ్రామంలో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం గ్రామంలో జిమ్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్సీని పూలమాల, శాలువాతో గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు పోలె డేవిడ్, నాయకులు అర్వ స్వాతీఅశోక్, అల్లి పెద్దిరాజు యాదవ్, బుర్రి పరమేశ్ యాదవ్, బత్తుల సుజయ్, ఊట కృష్ణయ్య, చిలుముల కవిరాజు, వెంపటి శంకర్ తదితరులున్నారు.

మాదక ద్రవ్యాల రహిత జిల్లానే లక్ష్యం

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ప్రమాణం చేయిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

కొండమల్లేపల్లి, ఆగస్టు 29 : మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా 'మిషన్ పరివర్తన్' చేపట్టినట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మండల కేంద్రంలో గంజాయి తాగి పట్టుబడిన 50మంది యువకులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకదవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు తాగితే ఆరు నెలల వరకు దాని ప్రభావం శరీరంలో ఉంటుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు సేవించి పట్టుబడితే మొదటిసారి వారిక సైక్రియాటిస్ట్ చేత కౌన్సెలింగ్ ఇప్పిస్తారని, రెండోసారి మాదక ద్రవ్యాలు సేవించి పట్టుబడితే 6నెలల వరకు జైలుశిక్ష ఉంటుందని గుర్తు చేశారు. ఒక్కసారి జైలుకు వెళ్తే జీవితంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అనర్హులు అవుతారని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల క్రయ విక్రయాలు సమాచారం తెలిస్తే 100నంబరుకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, డీఎస్పీ గిరిబాబు, దేవరకొండ సబ్‌డివిజన్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : సీఐ కరుణాకర్

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ సుధాకర్.

మిర్యాలగూడ, ఆగస్టు 29: ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వన్‌టౌన్ సీఐ కరుణాకర్ హెచ్చరించారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరూ కూడా ఎలాంటి గొడవలు, తగాదాలకు పాల్పడవద్దని, ల్యాండ్ సెటిల్‌మెంట్లలో తలదూర్చకూడదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

జలబిందెలతో కం ఆలయం వద్దకు గౌడ కులస్తులు, మహిళలు

కేతేపల్లి, ఆగస్టు 29 : మండలంలోని గుడివాడలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మించిన కంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సం దర్భంగా ఆలయాల్లో కం ఠమహేశ్వరస్వామి సురమాంబదేవి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠాపనకు ముందు దేవతామూర్తుల విగ్రహాలకు జలాభిషేకం చేసేందుకు డప్పు చప్పుళ్లతో సామూహికంగా గ్రామం నుంచి జలబిందెలతో బయల్దేరారు. ఆలయం వద్దకు చేరుకొని విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.

భర్త గొంతు నులిమి హత్య చేసిన భార్య

● వివాహేతర సంబంధమే కారణం

నల్లగొండ సిటీ, ఆగస్టు 29 : వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను భార్య హత్య చేసింది. ఈ ఘటన జిల్లా కేంద్రంలోని ముషంపల్లి రోడ్డులోని హైటెక్ కాలనీ సమీపంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సూర్యాపేట జిల్లా మోతె మండలం రాయపాడు గ్రామానికి చెందిన ఓర్సు వెంకన్న(50)భార్య మైసమ్మతో కలిసి కొన్ని రోజుల క్రితం బతుకు దెరువు కోసం నల్లగొండ వచ్చి స్థానిక హైటెక్ కాలనీ సమీపంలో గుడిసెలు వేసుకుని కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే నల్లగొండ మండలం వెలుగుపల్లికి చెందిన కండె భిక్షంతో వెంకన్న భార్య మైసమ్మకు పరిచయం ఏర్పడడంతో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం వెంకన్నకు తెలియడంతో ఇటీవల ఆమెను మందలించారు. అయిన ఆమె ప్రవర్తనలో